
చొక్కాను ప్రదర్శిస్తున్న నిర్వాహకులు

కాంగ్రెస్ గ్యారెంటీలతో 80 అంగుళాల చొక్కా ప్రదర్శన

వెంగళరావునగర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బాలాజీ వాస్తు శిల్పి వెన్ను అశోక్‌కుమార్ శ్రీ బాలాజీ టైలర్ షాప్ వద్ద 80 అంగుళాల పొడవుతో కుట్టిన చొక్కాతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ స్వచ్ఛంద సంస్థ జాతీయ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పి.వి.రవిశేఖర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను చొక్కా మీద స్టిచ్ చేసి, గుండీలకు మంత్రుల ఫొటోలు, తల భాగంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో ఏర్పాటు చేసి ప్రదర్శించారు.


మహిళా భవన్ పనులను ప్రారంభించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

● మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బంజారాహిల్స్ డివిజన్ ఎన్‌బీటీ నగర్‌లో రూ. 57 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మహిళా భవన్ పనులను బుధవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. నగరంలో అన్ని ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న వీడీసీసీ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. బస్తీలో కలుషిత నీరు సరఫరా అవుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో సమస్య పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై ఇనుపరాడ్ల తొలగింపు

బేగంపేట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణవాడిలో 8వ నంబర్ రహదారిని కబ్జా చేయడానికి సమీపంలోని ఖాళీ స్థలం యజమాని యత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. ఈ విషయం పత్రికల్లో రావడంతో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సీరియస్ అయ్యారు. రోడ్డు ఆక్రమణకు యత్నించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన ఇనుపరాడ్లను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను బుధవారం ఆదేశించారు. కార్పొరేటర్ టి. మహేశ్వరి నేతృత్వంలో అధికారులు ఇనుపరాడ్లను తొలగించారు. కడప గూండాలు చంపేస్తామని బెదిరిస్తున్నారని, ఫొటోలు, వీడియోలు తీస్తున్నారని మహిళలు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా.. బేగంపేట ఇన్‌స్పెక్టర్‌కు ఫోన్ చేసి చెప్పారు.


రహదారిపై తొలగించిన ఇనుపరాడ్లు

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశ ప్రగతి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బేగంపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా ఎదిగనప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఇటీవల బేగంపేటలో మయూరి మార్గ్‌కు చెందిన సుమారు 40 మంది మహిళలకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో కుట్టుమిషన్లు అందజేశారు. మహిళలు బుధవారం ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'పైపులైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి'

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా బస్తీల్లో పైపులైన్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని వెంకటేశ్వరనగర్ కాలనీ కార్పొరేటర్ మన్నె కవిత కోరారు. బుధవారం జలమండలి డైరెక్టర్ సి. సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనేక బస్తీల్లో తాగునీరు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, ఆ ప్రాంతాల్లో పైపులైన్‌ల ఏర్పాటు కోసం అంచనాలు రూపొందించినట్లు చెప్పారు. నిధులు మంజూరు చేయాలని జలమండలి డైరెక్టర్‌ను కోరారు.

అనాథ పిల్లలను దత్తత తీసుకున్న వైద్యురాలు

పంజాగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ గైనిక్ అంకాలజిస్టు డాక్టర్ స్రవంతి తన జన్మదినం సందర్భంగా ఇద్దరు అనాథ పిల్లలను దత్తత తీసుకున్నారు. నానల్‌నగర్‌లో ది హైదరాబాద్ చిల్డ్రన్ ఎయిడ్ సొసైటీకి చెందిన 4, 7 సంవత్సరాల వయస్సు ఉన్న ఇద్దరు బాలికలను దత్తత తీసుకున్నామని, మదర్స్ నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సైతం సందర్శించి వృద్ధులకు ఆహార పదార్థాలు అందజేశామని డాక్టర్ స్రవంతి తెలిపారు. బుధవారం ఎర్రమంజిల్‌లో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు.

ఎస్సీ వర్గీకరణే లక్ష్యం : టీఎండీ

పంజాగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా, హక్కుల కోసం పోరాడతామని తెలంగాణ మాదిగ దండోరా(టీఎండీ)గౌరవాధ్యక్షుడు రుద్రాల స్వామి, అధ్యక్షుడు దైద శ్యాంసుందర్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో టీఎండీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఇందులో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ స్థాయి నుంచి సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు. తమ హక్కుల కోసం ఏ, బీ, సీ, డీ వర్గీకరణే లక్ష్యంగా పోరాడతామన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులను అరికట్టాలన్నారు. తమ భూములను గత ప్రభుత్వం అవసరాల నిమిత్తం లాక్కుందని, వాటిని తిరిగి అప్పగించాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొమ్మగల్ల మోజెస్, అధికార ప్రతినిధిగా జి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పాలడుగు జానయ్య, సెక్రటరీ జనరల్‌గా దార యాదగిరి, ఉపాధ్యక్షులుగా చెవిటి బాల్‌రాజ్, ఎన్.రాము, యువజన విభాగం కన్వీనర్‌గా జి.మురళి, గ్రేటర్ అధ్యక్షుడిగా ఎన్. అర్జున్, ప్రచార కార్యదర్శిగా చాడ లింగం ఎన్నికయ్యారు.

సైఫాబాద్ పీజీ కళాశాలలో జాతీయ సెమినార్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్‌లో బుధవారం జాతీయ సదస్సు జరిగింది. సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో మల్టీ డిసిప్లినరీ దృక్పథం అనే అంశంపై జరిగిన సెమినార్‌లో ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ బి. రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా, హెచ్‌సీయూ స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ ప్రొఫెసర్ శ్రీనివాసరావు ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో 50 కంప్యూటర్లతో ఏర్పాటైన ల్యాబ్‌ను కంప్యూటర్ల దాత, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఈ. వెంకట నర్సింహారెడ్డి ప్రారంభించారు. సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జ్ఞానేష్, ఓయూ ఐటీ విభాగం యూసీఈ డాక్టర్ అబ్దుల్ హమీద్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డుకు డాక్టర్ లక్ష్మీకాంతం ఎంపిక

పంజాగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన ఐఏఎస్ విశ్రాంత అధికారి డాక్టర్ బి.లక్ష్మీకాంతం ఇండో ఇంటర్నేషనల్ అచీవర్ అవార్డు-2024కు ఎంపికయ్యారు. ఆయన చేసిన సేవలకు గాను 2023-2024 సంవత్సరానికి ఎడ్యుకేషన్ ఐకాన్(సివిల్ సర్వీసెస్ మెంటారింగ్)అవార్డు వరించింది. వచ్చే నెల 29న రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో ఇండియన్ ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో ప్రముఖ సినీనటి జాహ్నవి కపూర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు బుధవారం తెలిపారు.

డ్రగ్స్ కేసులో దొరకడానికి కారకులని..

బీఆర్ఎస్ కార్యకర్తల కిడ్నాప్.. దాడి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలను కిడ్నాప్ చేసి చితకబాదారు. సుమారు 25 మందికిపైగా ఈ దాడిలో పాల్గొన్నట్టు తెలుస్తోంది. కృష్ణానగర్‌కు చెందిన చోర్ అబ్బు గతంలో బీఆర్ఎస్‌లో ఉండేవాడు. ఇటీవల మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్‌తో కలిసి కాంగ్రెస్‌లో చేరాడు. నాలుగు నెలల క్రితం చోర్ అబ్బు, అతడి సోదరుడిపై డ్రగ్స్ కేసులు నమోదయ్యాయి. తాము దొరకడానికి బీఆర్ఎస్ కార్యకర్తలు సాయి, షేక్ అక్బర్ కారణమని అబ్బు భావించి దాడి చేసేందుకు అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. పథకం ప్రకారం ఈ నెల 27న తన అనుచరులతో కలిసి రెండు కార్లలో వెంకటగిరి చేరుకున్నారు. అక్బర్ గురించి వాకబు చేయగా.. అతడు గాయత్రిహిల్స్‌లో తన ఇంట్లో ఉన్నట్టు తెలిసింది. అబ్బు, అతడి మనుషులు అక్కడకు వెళ్లి అతడిని పిలిచారు. ఇంట్లో నుంచి బయటకు రాగానే కిడ్నాప్ చేసి కారులో ఎక్కించుకున్నారు. కృష్ణానగర్ వరకు కారులో తీసుకువస్తూ చితకబాదారు. కృష్ణానగర్‌లో ఓ టిఫిన్ సెంటర్ వద్ద ఉన్న సాయిని కూడా కిడ్నాప్ చేసి ఓ ఇంట్లోకి తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టారు. ఫోన్‌లో లైవ్ వీడియో పెట్టి డ్రగ్స్ కేసులో ఉద్దేశపూర్వకంగా ఇరికించినట్టు ఇద్దరి నుంచి వాంగ్మూలం తీసుకున్నారు.


గాయపడిన సాయి

అనంతరం పైపులతో కొట్టి విడిచిపెట్టారు. గాయపడిన సాయి, అక్బర్‌ను స్థానికులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించి జూబ్లీహిల్స్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోర్ అబ్బు, అల్తాఫ్, శ్రీకాంత్‌చౌదరి, సాయి, శ్రీనాథ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అబేజ్‌తోపాటు మరికొందరు పరారీలో ఉన్నారు. వారి కోసం ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దించినట్టు పోలీసులు తెలిపారు.

మాజీ డిప్యూటీ మేయర్ హస్తం

బీఆర్ఎస్ కార్యకర్తల దాడి వెనుక మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబాఫసీయుద్దిన్ హస్తం ఉందని కార్పొరేటర్లు దేదీప్యరావు, రాజ్‌కుమార్ పటేల్ ఆరోపించారు. స్టేషన్‌కు వచ్చిన వారు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తమ పార్టీ నాయకులపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. చోర్ అబ్బుపై గతంలో అనేక కేసులు ఉన్నాయని, అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయమై కమిషనర్‌ను త్వరలో కలుస్తామని చెప్పారు.

కాలుష్య కోరల్లో ప్రపంచం

● ఐఐసీటీ సీనియర్ సైంటిస్ట్ డా. ఎస్.వెంకట మోహన్
● అంబేడ్కర్ వర్సిటీలో జాతీయ సైన్స్ దినోత్సవం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రపంచం కాలుష్యం కోరల్లో చిక్కుకుంటోందని, ఇది భవిష్యత్ తరాల మనుగడనే ప్రశ్నార్థకంగా మారుస్తుందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) సీనియర్ శాస్త్రవేత్త డా.ఎస్.వెంకట మోహన్ అన్నారు. అంబేడ్కర్ వర్సిటీలో వీక్షిత్ భారత్‌లో భాగంగా జాతీయ సైన్స్ దినోత్సవం బుధవారం నిర్వహించారు. సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "సుస్థిర అభివృద్ధి సాంకేతిక జోక్యం"పై కీలకోపన్యాసం చేశారు. వాతావరణంలో కాలుష్య పరిమాణం రోజురోజుకూ పెరుగుతూ ఆందోళన కలిగిస్తోందని ఇది భవిష్యత్ తరాలకు తీవ్ర ఇబ్బందికరంగా మారనుందన్నారు. గాలిలో కార్బన్‌డయాక్సైడ్ శాతం ఉండాల్సిన పరిమాణం కంటే ఎక్కువగా నమోదవుతోందని, విపరీతంగా పెరుగుతోన్న జనాభా కూడా దీనికి కారణమన్నారు. కాలుష్య కారకాలను తగ్గించకపోతే భవిష్యత్‌లో మానవ మనుగడకు ముప్పు తప్పదన్నారు. వ్యర్థాలు రీ సైకిల్ చేయడం వల్ల కొంతమేర గాలి, జల కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చన్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి ఐఐసీటీ పరిశోధనలు చేస్తుందని తెలిపారు. అంబేడ్కర్ వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె.సీతారామరావు మాట్లాడుతూ.. శాస్త్ర సాంకేతిక రంగంలో సాధించిన అభివృద్ధి సామాన్యులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడినప్పుడే నిజమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్, సైన్స్ విభాగ డీన్ ప్రొఫెసర్ పుష్ప చక్రపాణి మాట్లాడుతూ ప్రఖ్యాత భారతీయ పరిశోధకులు సర్ సి.వి.రామన్ గుర్తుంచుకునేలా ఆయన పేరున జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం శుభసూచికమన్నారు.


మాట్లాడుతున్న డా.ఎస్.వెంకట మోహన్

'శాస్త్ర ప్రగతే దేశ ప్రగతి'

వెంగళరావునగర్,ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): శాస్త్ర ప్రగతే దేశ ప్రగతి అని, దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు అన్నారు. వేదిక జూబ్లీహిల్స్ జోన్ కమిటీ, విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్ సహకారంతో బుధవారం మధురానగర్‌లో పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాస్త్రీయ జీవన విధానాన్ని ఆచరించినప్పుడే సమాజం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటుందన్నారు. విద్యార్థులు శాస్త్రీయ సమ సమాజ నిర్మాణానికి దోహదపడాలన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు మిడిమిడి జ్ఞానంతో సైన్స్‌ను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఎస్.రవి, వేదిక సీనియర్ నాయకులు మోహన్, ఎస్.జితిన్‌ప్రసాద్, విజ్ఞాన్ జ్యోతి పబ్లిక్ స్కూల్ సీనియర్ ప్రిన్సిపాల్ జె.అరుణకుమారి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న రవీంద్రనాథ్ బొబ్బిలి

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటేనే

విద్యార్థులకు భవిష్యత్ : రవీంద్రనాథ్ బొబ్బిలి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని డీఎంఆర్ఎల్ శాస్త్రవేత్త రవీంద్రనాథ్ బొబ్బిలి అన్నారు. ప్రపంచ సైన్స్ డే సందర్భంగా బంజారాహిల్స్‌లో ముఫకంజా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సైన్స్ భవిష్యత్ తరాల అవసరాల 'పేరిట' సదస్సు బుధవారం జరిగింది. సదస్సులో పాల్గొన్న రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. నిత్య జీవితంలో ప్రతి మనిషికి ఎదురయ్యే అనుభవాలన్నీ సైన్స్‌తో ముడిపడి ఉంటాయన్నారు. పర్యావరణ పరిరక్షణ, చెట్ల సంరక్షణ ఇలా ప్రతి అంశాలను సైన్స్ ద్వారా తెలుసుకునే వెసులుబాటు ఉందని, సైన్స్ విలువ తెలుసుకోకుండా చాలా మంది ప్రకృతికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని అభిప్రాయపడ్డారు. అన్నిచోట్ల మిషన్‌తో పనులు జరగవన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహిపాల్ సింగ్ రావత్, సైన్స్ శాఖ అధిపతి ప్రొఫెసర్ అబ్దుల్ మజీద్ పాల్గొన్నారు.

పంజాగుట్ట: మధురానగర్ కాలనీలో శ్రీనిధి ఉన్నత పాఠశాలలో సర్ సీవీ రామన్ ఎఫెక్ట్ డే సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవం బుధవారం నిర్వహించారు. విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించి ప్రదర్శించారు. కేవీ రావు సైన్స్ సొసైటీ కార్యదర్శి కె.రత్న ప్రదర్శనను ప్రారంభించారు. పాఠశాల డైరెక్టర్లు కొల్లి లక్ష్మణ్ రావు, కృష్ణవేణి సుకుమార్, ప్రిన్సిపాల్ గీత, వైస్ ప్రిన్సిపాల్స్ విమల, రాజేశ్వరి పాల్గొన్నారు.

రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి సేవలు అభినందనీయం

ఆస్ట్రేలియా ఆరోగ్యమంత్రి అంబర్ జేడ్ శాండర్సన్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మాతృమూర్తులు, శిశు ఆరోగ్యంపై రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆస్ట్రేలియా ఆరోగ్యమంత్రి అంబర్ జేడ్ శాండర్సన్ అన్నారు. ఆస్పత్రిని బుధవారం ఆస్ట్రేలియా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి, వెస్ట్రన్ ఆస్ట్రేలియా హెల్త్‌కేర్ సంస్థల మధ్య హెల్త్ స్కిల్లింగ్ రంగంలో సహకారానికి ఈ సందర్శన లక్ష్యమని పేర్కొన్నారు. ఆస్పత్రిలో అందిస్తున్న సౌకర్యాలపై ఆమె యాజమాన్యాన్ని ప్రశంసించారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి ద్వారా అందిస్తున్న అత్యవసర సంరక్షణ సేవలు బాగున్నాయన్నారు. ఆస్పత్రి సీఎండీ డా.రమేష్ కంచర్ల మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1900 పడకలతో 19 ఆస్పత్రులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రిలో పీడియాట్రిక్, మెటర్నల్ హెల్త్‌కేర్‌లో చేస్తున్న సేవల గురించి ఇంటెన్సివ్ కేర్ సర్వీసెస్ డైరెక్టర్-రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి డా.దినేష్ కుమార్ చిర్ల ఆస్ట్రేలియన్ ప్రతినిధులకు వెల్లడించారు. కార్యక్రమంలో ఆస్ట్రేలియా ప్రతినిధులు స్టాసీ హెర్న్, జోడీ సౌత్, డా.జగదీష్ (జాగ్స్), లూసీ కిర్వాన్ వార్డ్ పాల్గొన్నారు.


ఆస్పత్రిని సందర్శించిన ఆస్ట్రేలియా ఆరోగ్యమంత్రి అంబర్ జేడ్ శాండర్సన్, ప్రతినిధులు

'లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం'

పంజాగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని ఆ పార్టీ ఉమెన్ పాలసీస్, రీసెర్చ్ విభాగం ఇన్‌చార్జి కరుణాగోపాల్ వర్తకవి అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో 17 సీట్లు గెలుస్తామన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పాత్ర జీరోకు చేరుకుందని, ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ, రాహుల్ మోదీ మధ్యనే పోటీ ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 80 రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం చూసినట్లుగానే ఇటీవల ప్రకటించిన మరో రెండు హామీలు కూడా విఫలం కానున్నాయన్నారు. రాహుల్ గాంధీ అమేథీని ఎంపిక చేసుకోకపోవడం అంటే కాంగ్రెస్ పతనం ఖాయమనే విషయం తెలుస్తోందన్నారు. మోదీ ప్రధాని అయినప్పుడు జీడీపీ ర్యాంకింగ్‌లో భారత్ 11వ స్థానంలో ఉండేదని, ఈరోజు 5వ స్థానానికి వచ్చిందన్నారు. భారతదేశానికి చెందిన రావి నది నీటిని 64 సంవత్సరాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందన్నారు. నదీజలాలు పాకిస్థాన్‌కు వెళ్తున్నాయని, మోదీ ఇటీవల ఆనకట్ట కట్టి ఆ నీటిని పంజాబ్, జమ్మూ కశ్మీర్‌కు మళ్లిస్తున్నారని చెప్పారు.

కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న

60 మందికి సర్టిఫికెట్లు అందజేత

అమీర్‌పేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రొఫెషనల్ స్టడీస్ ద్వారా కంప్యూటర్ బేసిక్స్‌లో శిక్షణ పొందిన 60 మంది అభ్యర్థులకు బుధవారం సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకా రామకృష్ణ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్మ సంఘం ఆధ్వర్యంలో కులాలకు అతీతంగా అందరికీ ఉచితంగా కంప్యూటర్ బెసిక్స్‌లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తదుపరి బ్యాచ్ అభ్యర్థుల ఎంపికకు ఇంటర్వ్యూలను మార్చి 4వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి కమ్మ సంఘం కార్యాలయంలో జరుగుతాయన్నారు. ఎంపికైన వారికి 6వ తేదీ నుంచి శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులకు వయోపరిమితి లేదని, 10వ తరగతి ఉత్తీర్ణులైతే సరిపోతుందన్నారు. ఆసక్తిగల వారు మార్చి 4వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9849566945, 9177661161 ఫోన్ నంబర్‌లలో సంప్రదించవచ్చన్నారు.

రిటైర్ట్ పోలీసు అధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ


బేగంపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రిటైర్ట్ పోలీసు అధికారుల సంఘం డైరీని బుధవారం ఆవిష్కరించారు. బేగంపేటలోని సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వి. భాస్కర్‌రెడ్డి, సభ్యులు ఆర్.పి. సింగ్, కమల్‌కుమార్, రతన్, ప్రభాకర్ రెడ్డి, నవీన్‌చంద్‌తో పాటు సుమారు 150 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం 14వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించి పెండింగ్ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో శేషగిరిరావు, రాజయ్య, నర్సింహారావు, రాగవరెడ్డి, గోపాల్‌రావు, సుధాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో 'మాట' అధ్యక్షుడు శ్రీనివాస్, సుమ, నటుడు రాజీవ్ కనకాల

పేదలకు సేవ చేసే అవకాశం లభించింది

● 'మాట' అధ్యక్షుడు శ్రీనివాస్ గనగోని

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): పేదలకు సేవ చేసే అవకాశం మన అమెరికా తెలుగు అసోసియేషన్ (మాట) ద్వారా లభించిందని సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ గనగోని అన్నారు. యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఉచిత కంటి క్యాటరాక్ట్ ఆపరేషన్ శిబిరం బుధవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో యాంకర్ సుమ, నటుడు రాజీవ్ కనకాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. చెన్నైకి చెందిన శంకర్‌నేత్రాలయతో కలిసి ఏర్పాటు చేసిన శిబిరంలో 2,300 మంది పరీక్షలు చేయించుకోగా 200 మందికి ఉచిత క్యాటరాక్ట్ ఆపరేషన్‌లు నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 19 వరకు వరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యాంకర్ సుమ కనకాల మాట్లాడుతూ.. 2000 మంది పైగా ఒకేసారి కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శంకర్ నేత్రాలయ ప్రతినిధి అరుల్, డాక్టర్ విజయ్‌భాస్కర్ బొలగం, ప్రవాసాంధ్రుడు ప్రదీప్ సామల, టీవీ ఫెడరేషన్ సభ్యుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు


పురస్కార గ్రహీతలతో అతిథులు, నిర్వాహకులు

స్ఫూర్తిదాయక మహిళలకు

సబల-సత్యభామ పురస్కారాలు ప్రదానం

పంజాగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): వివిధ రంగాల్లో రాణిస్తున్న 20 మంది మహిళలకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గోనె వెంకటేశ్వర సేవా సంస్థ సబల-సత్యభామ పురస్కారాలను ప్రదానం చేసింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి పురస్కారాలు అందజేస్తున్నామని సంస్థ వ్యవస్థాపకుడు గోనె రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి, సంఘ సేవకులు నిహారికా రెడ్డి, కవిత వెల్దిలు పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సహ వ్యవస్థాపకురాలు గోనె స్వర్ణ, ఆర్.జె.హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్‌భవన్ పాఠశాల వార్షిక క్రీడోత్సవాలు



కవుల వేషధారణలో విద్యార్థులు

బేగంపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రాజ్‌భవన్ పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ప్రముఖ నటులు సంపూర్ణేష్‌బాబు, అప్సర అజాద్, సాయికృష్ణ, ఆల్విన్ స్వీట్ హౌస్‌ల డైరెక్టర్ దొరైస్వామి పాల్గొన్నారు. దొరైస్వామి మాట్లాడుతూ.. పదో తరగతిలో 10జీపీఏ వచ్చిన విద్యార్థులకు లక్ష రూపాయలు, 9 జీపీఏ పైన వచ్చిన వారికి రూ. 2 వేలు ఇస్తానన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. "కవన విజయం" అనే భావనతో నన్నయనాటి నుంచి దాశరధి వరకు ఉన్న ప్రముఖ కవుల వేషధారణలో అకట్టుకున్నారు.


ఆధునిక బ్రీత్ ఎనలైజర్ పరికరాలను అందజేస్తున్న డియాజియో సంస్థ ప్రతినిధులు

మద్యం తాగి వాహనాలు నడపడం ప్రమాదకరం

● డీజీపీ రవిగుప్తా

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడపడం తమతోపాటు ఎదుటి వారికి ప్రమాదకరమని డీజీపీ రవిగుప్తా అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను కట్టడి చేసి ప్రజలను ప్రమాదాల బారి నుంచి కాపాడేందుకు పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. డీజీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో డియాజియో కార్పొరేట్ ఎఫైర్స్ సీనియర్ జనరల్ మేనేజర్ రవివర్మ తెలంగాణ పోలీస్ శాఖకు 50 అత్యాధునిక బ్రీత్ ఎనలైజర్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. డియాజియో అందించిన పరికరాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతాయని చెప్పారు. బాధ్యతాయుతంగా వాహనాలు నడపడం వల్ల తమతోపాటు ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చని అదనపు డీజీపీ(రోడ్డు భద్రత) మహేష్ భగవత్ అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిని కట్టడి చేసేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టమైన ప్రణాళికతో పనిచేస్తున్నారని అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో డియాజియో సంస్థ ప్రతినిధులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): అతివేగంగా వస్తున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి గాల్లోకి లేచి రోడ్డుకు మరోవైపు పడి ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఓ మైనర్ స్వల్పంగా గాయపడ్డాడు. మలక్‌పేటకు చెందిన మైనర్(17) స్విఫ్ట్ కారులో స్నేహితుడి(17)తో కలిసి బుధవారం మాదాపూర్ వచ్చాడు. తిరిగి ఇంటికి బయలుదేరారు. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు 45 వద్ద కేబుల్ బ్రిడ్జి దిగగానే కారు అదుపు తప్పింది. వేగంగా వెళ్లి డివైడర్‌ను ఢీ కొట్టింది. గాల్లో లేచి రోడ్డుకు మరో వైపు పడి ఎదురుగా వస్తున్న క్యాబ్‌ను ఢీకొట్టి ఆగిపోయింది. ఈ ఘటనలో కారు నడుపుతన్న మైనర్‌కు గాయాలయ్యాయి. క్యాబ్‌తోపాటు మైనర్లు నడుపుతున్న కారు ధ్వంసమయ్యాయి. జూబ్లీహిల్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మైనర్లకు శ్వాస పరీక్ష చేయగా.. మద్యం తాగలేదని తేలింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ధ్వంసమైన కారు

పార్సిల్‌తో ఉడాయించిన ఉబెర్ రైడర్

మోతీనగర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): పార్సిల్‌తో ఉడాయించాడు ఉబెర్ రైడర్. ఈ ఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. అయ్యప్ప సొసైటీలో నివసిస్తున్న గొల్ల వీరేష్ అనే యువకుడు సైబర్ టవర్స్ సమీపంలో ఓ పీజీ హాస్టల్‌లో ఉంటున్న తన సోదరికి పార్సిల్ పంపేందుకు మంగళవారం ఉబెర్ యాప్ ద్వారా బైక్ బుక్ చేశాడు. పార్సిల్ తన సోదరికి ఇవ్వాలని రైడర్‌కు చెప్పాడు. బైక్ బయలుదేరిన కొద్ది సేపటికి తాను బుక్ చేసిన ఆర్డర్ క్యాన్సిల్ కావడం ఫోన్లో చూసి బాధితుడు ఆందోళన చెంది రైడర్‌కు ఫోన్ చేయగా అతడు స్పందించలేదు. దీంతో కస్టమర్‌కేర్‌కు ఫిర్యాదు చేశాడు. ఉబెర్ నిర్వాహకులు బైక్ రైడింగ్‌కు వచ్చిన వ్యక్తి మొబైల్ నంబర్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. సదరు నంబర్‌కు బాధితుడు ఫోన్ చేయగా.. రైడింగ్‌కు వచ్చిన వ్యక్తి సరైన సమాధానం చెప్పకపోగా దుర్భాషలాడడంతో మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

గుండెపోటుతో ఎల్లమ్మ ఆలయ ధర్మకర్త మృతి

అమీర్‌పేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఎల్లమ్మ ఆలయ ధర్మకర్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎస్. అనిల్‌కుమార్ గుండెపోటుతో మంగళవారం మృతిచెందాడు. స్నానం చేసి బాత్‌రూమ్ నుంచి బయటకు వస్తుండగా ఛాతిలో నొప్పి రావడంతో కిందపడిపోయాడు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుం సభ్యులను ఓదార్చారు.

'పట్టుకున్న ఇసుక లారీలను విడుదల చేయాలి'

పంజాగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా పాల్వంచ చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్న 19 ఇసుక లారీలను మైనింగ్ ఓవర్ లోడ్ పెనాల్టీతో రిలీజ్ చేయాలని తెలంగాణ స్టేట్ లారీ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ప్రభుత్వానికి, రవాణా శాఖ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో లారీ యజమానులతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు మూడు నెలలు పర్మిట్ రద్దు చేస్తామని చెబుతున్నారని, దీంతో తమతో పాటు లారీలపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు.

కాలుష్య కోరల్లో ప్రపంచం

ప్రపంచం పూర్తిగా కాలుష్యం కోరల్లో చిక్కుకుంటోందని ఇది భవిష్యత్ తరాల మనుగడనే ప్రశ్నార్థకంగా మారుస్తుందని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) సీనియర్ శాస్త్రవేత్త డా.ఎస్.వెంకటమోహన్ అన్నారు. విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంచి, వారి ఆలోచనలకు పదును పెట్టేలా చేస్తే గొప్ప ఆవిష్కరణలు చేయగలరని తిరుమలగిరి ఎంఈఓ బాలునాక్ అన్నారు. వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తే సమాజానికి ఉపయోగపడే పరికరాలను తయారుచేసి ఆశ్చర్యపరుస్తారని, అందుకు బోయినపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన వేదిక అయిందని ఎంఈఓ పేర్కొన్నారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో మూడు రోజులపాటు జరిగిన సైన్స్‌డే వేడుకలు బుధవారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా ఎన్ఆర్ఎస్‌సీ రిటైర్డ్ శాస్త్రవేత్త చంద్రశేఖర్ హాజరయ్యారు. చంద్రయాన్ ద్వారా కనుగొన్న చంద్రగ్రహ రహస్యాలను ఎన్ఆర్ఎస్‌సీ పరిశోధనల గురించి విద్యార్థులకు వివరించారు.

● ఐఐసీటీ సీనియర్ సైంటిస్ట్ డా.వెంకట మోహన్ ● అంబేడ్కర్ వర్సిటీలో ఘనంగా జాతీయ సైన్స్ డే


మాట్లాడుతున్న డా.ఎస్.వెంకట మోహన్

హైదరాబాద్‌సిటీ, ఫిబ్రవరి28 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ వర్సిటీలో వీక్షిత్ భారత్‌లో భాగంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'సుస్థిర అభివృద్ధి సాంకేతిక జోక్యం'పై సీనియర్ శాస్త్రవేత్త డా.ఎస్.వెంకటమోహన్ కీలకోపన్యాసం చేశారు. వాతావరణంలో కాలుష్య పరిమాణం రోజురోజుకూ పెరుగుతూ ఆందోళన కలిగిస్తోందని ఇది భవిష్యత్ తరాలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారనుందన్నారు. గాలిలో కార్బన్‌డయాక్సైడ్ శాతం ఉండాల్సిన పరిమాణం కంటే ఎక్కువగా నమోదవుతోందని, విపరీతంగా పెరుగుతోన్న జనాభా కూడా దీనికి కారణంగా నిలుస్తుందన్నారు. కాలుష్య కారకాలను తగ్గించక పోతే భవిష్యత్‌లో మానవ మనుగడకే పెద్ద ముప్పుగా నిలుస్తుందన్నారు. వ్యర్థాలు రీ సైకిల్ చేయడం వల్ల కొంతమేర అటు గాలి, ఇటు జల కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చని ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్నాయని, అయినా ప్రజల భాగస్వామ్యం లేకుండా పూర్తిస్థాయిలో కాలుష్యాన్ని అరికట్టడం సాధ్యం కాదన్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి ఐఐసీటీ పరిశోధనలు చేస్తుందని, అనేక పరిశ్రమలు తమ ఉత్పత్తి కేంద్రాల నుంచి వ్యర్థాలను నేరుగా అటు భూమిలోకి ఇటు వాతావరణంలోకి వదలడం ద్వారా కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోందన్నారు. అంబేడ్కర్ వర్సిటీ ఉపకులపతి ప్రొ.కె.సీతారామారావు మాట్లాడుతూ ఒక వైపు శాస్త్రీయ పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నా మరో వైపు మూఢనమ్మకాలు ప్రజలను ప్రభావితం చేస్తున్నాయన్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో సాధించిన అభివృద్ధి సామాన్యులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడ్డప్పుడే నిజమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్, సైన్స్ విభాగ డీన్ ప్రొ.పుష్ప చక్రపాణి మాట్లాడుతూ ప్రఖ్యాత భారతీయ పరిశోధకులు సర్ సి.వి.రామన్ గుర్తుంచుకునేలా ఆయన పేరున జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరపడం శుభసూచికమన్నారు.


సైన్స్ పెయిర్‌లో విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ బాలునాయక్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు

ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

బోయినపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): జాతీయసైన్స్ డేను పురస్కరించుకుని బుధవారం బోయినపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో విద్య వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ పెయిర్)ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ బాలునాయక్, సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, బోయినపల్లి ఎస్ఐ శివశంకర్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన విద్య వైజ్ఞానిక నమూనాలను వారు ఆసక్తిగా తిలకిస్తూ విద్యార్థులను అభినందించారు. ఎంఈవో బాలునాయక్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని అన్నారు. ఈ ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని జాతీయ సైన్స్ పెయిర్‌కు ఎంపికచేసి ప్రభుత్వ ఖర్చులతో పంపిస్తామని అన్నారు. సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. ఎస్ఐ శివశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులే ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంతో సృజనాత్మకత ఉంటుందని దానిని వెలికితీస్తే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. విద్యార్థులకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్నప్రతాప్ తనవంతు సహాయసహకారాలు అందించారు. కార్యక్రమంలో టీచర్లు సుధ, రాజేశ్వరి, రవి, సులోచన, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.


బహుమతి అందజేస్తున్న ఎన్ఆర్ఎస్‌సీరిటైర్డ్ శాస్త్రవేత్త చంద్రశేఖర్

రాష్ట్రపతి నిలయంలో

తిరుమలగిరి ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన సైన్స్ డే వేడుకల్లో సీసీఎంబీ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త బిశ్వజీత్ భూత, భవిష్యత్, వర్తమాన వ్యవహారాల కలాల ఆవిష్కరణ గురించి వివరించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ పాఠశాలలు, ఇంజనీరింగ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన సుమారు వెయ్యిమంది విద్యార్థులు, జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.


ఆధునిక బ్రీత్ ఎనలైజర్‌లను అందజేస్తున్న డియాజియో సంస్థ ప్రతినిధులు

డ్రంకెన్‌డ్రైవ్ ప్రమాదకరం: డీజీపీ రవిగుప్తా

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడపడం తమతోపాటు ఎదుటి వారికి ప్రమాదకరమని డీజీపీ రవిగుప్తా అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను కట్టడి చేసి ప్రజలను ప్రమాదాల బారి నుంచి కాపాడేందుకు పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. డీజీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో డియాజియో కార్పొరేట్ ఎఫైర్స్ సీనియర్ జనరల్ మేనేజర్ రవివర్మ తెలంగాణ పోలీస్ శాఖకు 50 అత్యాధునిక బ్రీత్ ఎనలైజర్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ రవిగుప్తా మాట్లాడుతూ డియాజియో అందించిన పరికరాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతాయని చెప్పారు. బాధ్యతాయుతంగా వాహనాలు నడపడం వల్ల తమతోపాటు ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చని అదనపు డీజీపీ(రోడ్డు భద్రత) మహేష్ భగవత్ అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిని కట్టడి చేసేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టమైన ప్రణాళికతో పనిచేస్తున్నారని అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో డియాజియో సంస్థ ప్రతినిధులు, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న భాస్కర్‌రెడ్డి, ఆర్‌పీ.సింగ్, కమల్‌కుమార్ తదితరులు

బేగంపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం డైరీని బుధవారం ఆవిష్కరించారు. బేగంపేటలోని సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వి.భాస్కర్‌రెడ్డి, సభ్యులు ఆర్‌పీ.సింగ్, కమల్‌కుమార్, రతన్, ప్రభాకర్‌రెడ్డి, నవీన్‌చంద్‌తో పాటు సుమారు 150 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం 14వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించి పెండింగ్ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో శేషగిరిరావు, రాజయ్య, నర్సింహారావు, రాగవరెడ్డి, గోపాల్‌రావు, సుధాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


ముగింపు వేడుకల్లో ప్రతాప్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

బోయినపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి న్యూసిటీ కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వారంరోజులపాటు జరిగిన 22వ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం రాత్రి ఘనంగా ముగిశాయి. ఈ వేడుకలు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్నప్రతాప్ ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యురాలు జంపన్న విద్యావతి, లావణ్య రాధిక, ఆలయ ప్రధానఅర్చకుడు పవన్‌స్వామి, అర్చకులు దీపక్‌స్వామి, శ్రీధర్ స్వాములు, ఆలయ ప్రెసిడెంట్ నారాయణ, సెక్రటరీ లక్ష్మణ్, సభ్యులు జగన్నాథం, రామ్మోహన్, సాంబశివరావు, నర్సింగరావు, పెంటారెడ్డి, సుధీర్, రేమష్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క రూపాయి దుర్వినియోగమైనా ఏ శిక్షకైనా సిద్ధమే

మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ప్రొ.వెంకట్రావ్

బర్కత్‌పుర, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ట్రస్ట్‌బోర్డులో ఒక్క రూపాయి దుర్వినియోగమైనా ఏ శిక్షకైనా తాము సిద్ధమేనని, ఆరోపణలు రుజువు చేయకపోతే ట్రస్ట్‌బోర్డులో అడుగు పెట్టనీయమని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ మ్యాడం వెంకట్రావ్ హెచ్చరించారు. ఇటీవల ట్రస్టీలు ఆకుల పాండురంగారావు, మందా సూర్యప్రకాష్, నిమ్మ శంకర్‌లు ప్రెస్‌మీట్‌లో ట్రస్ట్‌బోర్డుపై లేనిపోని ఆరోపణలు చేశారన్నారు. ఆరోపణలు బేషరతుగా ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడ ట్రస్ట్‌బోర్డు కార్యాలయంలో ట్రస్టీలు తెలంగాణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్, యలగందుల దేవేందర్, ఆకుల నగేష్, అమరం చంద్రశేఖర్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. ట్రస్ట్‌బోర్డును కబ్జా చేసి తమ ఆధీనంలోకి తీసుకోవడానికే ముగ్గురు ట్రస్టీలు కుట్రలు చేస్తూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. వారు చేసిన ఆరోపణలో ఏ ఒక్కటీ వాస్తవం కాదన్నారు. ట్రస్టీల అభిప్రాయాలకు అనుగుణంగానే యాక్సిక్ బ్యాంకులో ట్రస్ట్ బోర్డు కొత్త అకౌంట్ ప్రారంభించామని, అవార్డులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం ఆలస్యం కాకుండా ఉండడానికి ఈ కొత్త అకౌంట్ అని స్పష్టం చేశారు. ట్రస్టీలో అయిదుగురే ఉండాలనే నిబంధన ఏమి లేదన్నారు. ఇప్పటికైనా ట్రస్టీలు చేసిన ఆరోపణలు విరమించుకోవాలన్నారు. ట్రస్ట్‌బోర్డు సేవలను ఆపే శక్తి ఎవరికీ లేదన్నారు. ట్రస్ట్ బోర్డుపై ఆరోపణలు చేసిన ముగ్గురు ట్రస్టీలపై పరువునష్టం దావా వేస్తామని స్పష్టం చేశారు.

దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత కుటుంబాన్ని పరామర్శించిన మైనంపల్లి

మచ్చబొల్లారం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత కుటుంబాన్ని బుధవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శించారు. అతిచిన్న వయసులో ఎమ్మెల్యే అయి ఎంతో భవిష్యత్ ఉన్న లాస్యనందిత మరణం చాలా దురదృష్టకరమని, వారి కుటుంబానికి ఏ సాయం కావాల్సినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

వ్యభిచార ముఠా అరెస్ట్

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి):మారేడ్‌పల్లిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ ఫ్లాట్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. మారేడ్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తాడేపల్లి గూడెంకు చెందిన కుమారి మారేడ్‌పల్లి ఇంద్రపురి రైల్వే కాలనీలో ఓ అపార్ట్‌మెంట్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని వ్యభిచారం నిర్వహిస్తోంది. పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం సాయంత్రం దాడులు నిర్వహించగా ఓ విటుడు షేక్ జుబెర్, ఓ మహిళ(35) పట్టు బడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని మారేడ్‌పల్లి పోలీసులకు అప్పగించారు. నిర్వాహకురాలు, విటుడిపై 370, 370ఏ పిటీ కేసు నమోదు చేసి, రిమాండ్‌కు, మహిళను ప్రజ్వల హోమ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.


మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట మార్కండేయ దేవాలయంలో బుధవారం ప్రత్యేకపూజా కార్యక్రమాలను ప్రధాన పూజారి రఘు స్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుజ్జ ప్రవీణ్ కుమార్, బొడ్డు సంతోష్, చిలువేరు రామకృష్ణ, బొడ్డు యాదగిరి, బొడ్డు మహేష్, నగంటి తిరుపతి గోళిక రాజేశం దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

నేడు బీజేపీ విజయ సంకల్ప యాత్ర

హాజరు కానున్న సినీనటి కుష్బూ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ లక్ష్మణ్


మాట్లాడుతున్న జె.రామకృష్ణ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బీజేపీ విజయ సంకల్ప యాత్రను గురువారం సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో నిర్వహించనున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు బుధవారం సికింద్రాబాద్‌లో నిరవహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కంటోన్మెంట్‌లోని అన్ని వార్డుల్లో జరిగే ఈ యాత్రకు సినీనటి, బీజేపీ జాతీయ నాయకురాలు కుష్బూ పాల్గొననున్నారు. జీవీఆర్ గార్డెన్ నుంచి ప్రారంభమయ్యే విజయ సంకల్ప యాత్ర అన్ని వార్డుల మీదుగా మధ్యాహ్నం తర్వాత సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రవేశిస్తుందని, కుష్బూతోపాటు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు బి.శ్యాంసుందర్ గౌడ్ తదితర నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దుతున్న ప్రధాని మోదీ పాలనకు దేశ విదేశాల్లో ప్రశంసలు వెలువడుతున్నాయని అన్నారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ టికెట్ కోసం తాను కూడా దరఖాస్తు చేసుకున్నానని రామకృష్ణ తెలిపారు.

అడ్డగుట్టలో తాగునీటికి కటకట

అడ్డగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలం అప్పుడే మొదలైంది. మారేడుపల్లి జలమండలి పరిధిలోని అడ్డగుట్ట డివిజన్‌లోని లంబాడీబస్తీ, శాస్త్రినగర్, ప్రభుత్వ పాఠశాల ముందు బస్తీలో వారం రోజుల నుంచి లోప్రెషర్ సమస్య తీవ్రంగా ఉంది. దీంతో బస్తీవాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజు విడిచి రోజు 45 నిమిషాలు పాటు మంచినీరు సరఫరా కావాలి. కానీ లోప్రెషర్ కారణంగా ప్రజలు తగినన్ని నీళ్లు పట్టుకోలేకపోతున్నారు. అడ్డగుట్టలో వాల్వ్ పాడైపోవడం వల్ల లోప్రెషర్ సమస్య ఉందని జలమండలి మారేడుపల్లి ఏఈ స్రవంతి తెలిపారు. 24 గంటల్లో కొత్త వాల్వ్ మరమ్మతులుచేస్తున్నాం.

బెంగాళీ నామశూద్రులకు ఎస్సీ హోదా ఇవ్వండి

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బెంగాళీ నుంచి వలస వచ్చి స్థిరపడిన నామశూద్రులను ఎస్సీ జాబితాలో చేర్చి రిజర్వేషన్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన పలువురు బెంగాళీ నామశూద్రులతో కలిసి నగరంలోని జాతీయ ఎస్సీ కమిషన్ ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లారు. డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1971లో బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది శరణార్థులుగా వచ్చి కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో స్థిరపడ్డారని తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో నామశూద్రులను ఎస్సీలుగా గుర్తించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఎస్సీ జాబితాలో చేర్చేలా కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎన్‌డీపీఎస్ కేసులో నిందితులకు జైలు, జరిమానా

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): నార్కొటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) కేసులో ఏ1 నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10లక్షలు జరిమానా, ఏ2కు రెండు సంవత్సరాల కారగార శిక్షతో పాటు రూ.5వేల జరిమానా విధిస్తూ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డా.పట్టాభి రామారావు తీర్పు వెల్లడించారు. పీపీ రాజిరెడ్డి కథనం ప్రకారం.... 2022 సెప్టెంబర్ 22న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో కొందరు యువకులు గంజాయి తరలిస్తుండగా, వేవ్‌రాక్ రోడ్‌లో పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. వారి బ్యాగులలో సుమారు 72 కిలోల గంజాయిని గుర్తించారు. గచ్చిబౌలి పోలీసులు చార్జ్‌షీట్ వేయగా, విచారణ అనంతరం న్యాయమూర్తి తాజాగా తీర్పు విలువరించారు.

వ్యక్తి దారుణ హత్య

జీడిమెట్ల, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): హెచ్‌ఎంటీకాలనీలోని నిర్మానుష్య ప్రాంతంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు, మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్ రాష్ట్రం, ఔరంగాబాద్, తానా, అజాద్ బింగా గ్రామానికి చెందిన రమేష్‌రామ్(45) కుటుంబసభ్యులతో కలిసి బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి జీడిమెట్ల రామిరెడ్డినగర్‌లో నివాసముంటున్నాడు. స్థానికంగా ఉన్న వినాయక కెమికల్స్‌లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రమేష్‌రామ్‌కు భార్య, ఐదుగురు పిల్లలు ఉన్నారు. రమేష్‌రామ్ మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో స్నేహితులతో కలిసి పైప్‌లైన్ రోడ్డులోని ఓవైన్‌షాప్ వద్ద మద్యం తాగారు. రాత్రి ఇంటికి వెళ్లలేదు. బుధవారం తెల్లవారుజామున హెచ్‌ఎంటీ కాలనీలోని నిర్మానుష్య ప్రాంతంలో హత్యకు గురై కనిపించాడు. రమేష్‌రామ్‌ను వాకింగ్ చేస్తున్న వ్యక్తులు గుర్తించి జీడిమెట్ల పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా మృతుడి ఒంటిపై దుస్తులు ఊడదీసి ఉన్నాయి. బీరు బాటిళ్లతో తలపై కొట్టిన ఆనవాళ్లున్నాయి. మృతుడి వద్ద లభించిన ఆధార్‌కార్డు ఆధారంగా వివరాలు సేకరించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు ప్రారంభించారు. రామిరెడ్డినగర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దారుణానికి పాల్పడింది హిజ్రాలు అయి ఉంటారేమోనన్న కోణంలోనూ పోలీసులు విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

మిగతా రెండు గ్యారెంటీలూ అమలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలు అమలు అయ్యాయని, మిగతా రెండింటినీ 100 రోజుల్లోపు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.యాదగిరి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గ్యాస్, విద్యుత్ బిల్లుల రెండు గ్యారంటీలను అమలు చేసిన సందర్భంగా బుధవారం అడ్డగుట్ట చౌరస్తాలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీల్లో గతంలో రెండు గ్యారంటీలను అమలు చేశారన్నారు. నిన్న మరో రెండు గ్యారంటీలను సీఎం అమలు చేసి చూపించారన్నారు. మరో రెండు గ్యారంటీలను కూడా వందరోజుల్లో పూర్తి చేస్తారన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పుంజుకుంటోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. 'వచ్చింది వచ్చింది జీరో బిల్లు వచ్చింది. 'తగ్గింది తగ్గింది గ్యాస్ ధర దగ్గింది' అని నినాదాలతో అడ్డగుట్ట మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లమ్మ, సునీత, లలిత, లక్ష్మి, కమల, అరుణ, సాలమ్మ, రాణి, చిలకమ్మ, అర్జున్, యాదగిరి పాల్గొన్నారు.


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నేత యాదగిరి

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

అడ్డగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం అమలు చేయాలని బాలల హక్కుల పరిరక్షణ సమితి కార్యదర్శి సీహెచ్.లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ప్రగతిభవన్‌లో విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బుధవారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారేడుపల్లి మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన భోజనం అందడంలేదన్నారు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రైవేట్‌పాఠశాలలో ఫీజుల నియంత్రణ జరుగడంలేదన్నారు. ముఖ్యంగా మురికివాడల్లో పిల్లలు మద్యం, మాదకద్రవ్యాలకు అలవాటుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ 195 మంది పిల్లలు బాలకార్మికులుగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ ప్రవీణ్, మాదకద్రవ్యాల కమిటీ సలహాదారు ఎం.అజయ్‌బాబు, ఆర్.మల్లేష్, సమ్మయ్య, నర్సింగ్‌రావు, రామలీల, సీపీఐ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి కాంపెల్లి శ్రీనివాస్, గోపి, సాయిబాబా, హరి, కర్నాకర్, రాణి, షీల, ప్రకాశ్ జెనీష్, సందీప్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.


విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న లక్ష్మీనారాయణ, రాంలీల

ఘనంగా రాజ్‌భవన్ పాఠశాల వార్షిక క్రీడోత్సవాలు



రాజ్‌భవన్ పాఠశాలలో కవుల వేషధారణతో ఉన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు


బేగంపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రాజ్‌భవన్ పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ప్రముఖ నటులు సంపూర్ణేష్‌బాబు, అప్సర అజాద్, సాయికృష్ణ, అల్విన్ స్వీట్ హౌస్‌ల డైరెక్టర్ దొరైస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొరైస్వామి మాట్లాడుతూ.. పదో తరగతిలో 10జీపీఏ వచ్చిన విద్యార్థులకు రూ.లక్ష, 9 జీపీఏ పైన వచ్చిన విద్యార్థులకు రూ.2వేలు ఇస్తానన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. భవన విజయం మాదిరిగా "కవన విజయం" అనే భావనతో నన్నయనాటి నుంచి దాశరథి వరకు ఉన్న ప్రముఖ కవుల వేషధారణలో ఆకట్టుకున్నారు. చక్కటి పద్యాలు, కవితలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో అగ్ని ప్రమాదం

కాలి బూడిదైన దుకాణాలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని పలు దుకాణాలు దగ్ధమైన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సుచిత్ర- కుత్బుల్లాపూర్ రహదారిలో ఉన్న స్టేట్ బ్యాంకు ఎదురుగా రోడ్డు పక్కన కొందరు వీధి వ్యాపారులు వివిధ రకాల దుకాణాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి సుమారు 11.15 గంటల సమయంలో దుకాణాల నుంచి మంటలు వస్తున్నట్లు గమనించిన స్థానికులు జీడిమెట్ల ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలికి ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ప్రధానంగా పండ్ల దుకాణం, మాంసం దుకాణం, స్క్రాపు దుకాణం, జూస్ పాయింట్‌తో పాటు పలు రకాల దుకాణాలను నిర్వహిస్తున్నారు. పండ్ల దుకాణంలో ఉన్న 4 రిఫ్రిజిరేటర్లతో పాటు పండ్లు, తోపుడు బండ్లు ఇతరత్ర సామగ్రి కాలి బూడిదయ్యాయి. మంటలు సుమారు మూడు అంతస్తుల ఎత్తుకు ఎగసి పడడంతో ఆ వేడికి పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ కిటికీల అద్దాలు పగిలిపోయాయి. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. సుమారు రూ.5 లక్షల నుంచి రూ 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందా లేక గ్యాస్ సిలిండర్ పేలడం వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


పేలిన సిలిండర్లు


కాలి బూడిదైన దుకాణాలు

దుకాణం మూసి ఇంటికి వెళ్లేలోపు



మంగళవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో పండ్ల దుకాణం మూసివేసి ఇంటికి బయలుదేరాము. మేము ఇంటికి చేరుకునే లోపే దుకాణంలో మంటలు చెలరేగాయని ఫోన్ చేసి చెప్పారు. తిరిగి వచ్చి చూసేసరికి అప్పటికే మంటలు భారీగా ఎగిసిపడుతున్నాయి. శివరాత్రి పండుగ దృష్ట్యా మంగళవారం ఉదయమే సుమారు రూ. 4 లక్షల విలువ గల పండ్లను తెచ్చి పెట్టాం. మొత్తం సుమారు రూ. 12 లక్షల విలువ గల ఆస్తి నష్టం జరిగింది.

\- సురేందర్ మహర్యు, పండ్ల దుకాణం నిర్వాహకుడు